క్లుప్తంగా

రాయితీని వినియోగించుకోవాలి



ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్‌పై అందిస్తున్న 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించిన వారికి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 31 వరకు 25 శాతం రాయితీ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. టీపీవో ఆంజనేయులు, ప్రభాకర్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

ఆర్మూర్‌టౌన్: మున్సిపాలిటీని పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని 18, 31, 35వ వార్డులలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. కాలనీలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకోరావాలన్నారు.సానిటేషన్ ఎస్సై గజానంద్, జవాన్లు పాల్గొన్నారు.

లోటస్ స్మార్ట్ స్కూల్ విద్యార్థినికి నృత్యశ్రీ అవార్డు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లోటస్ స్మార్ట్ పాఠశాలలో చదువుతున్న గడ్డం శ్రీహిత విద్యార్థిని నాట్యంలో ప్రతిభ కనబర్చినందుకు నృత్యశ్రీ అవార్డును అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పోహార్ అంబిక తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా నృత్యమాల నిత్యకళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ వారు సంయుక్తంగా ఆంధ్ర నాట్యం కార్యక్రమం నిర్వహించారు. కాగ ఆంధ్ర నాట్యంలో శ్రీహిత ప్రతిభ కనబర్చి అవార్డు అందుకుందన్నారు. కూచిపూడి నాట్యంలో కూడా గతంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పల్లవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకచక్రేశ్వర గోశాల సందర్శన

బోధన్‌రూరల్: పట్టణంలోని ఏకచక్రేశ్వర గోశాలను గురు మదనానంద సరస్వతీ పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామిజీ శనివారం సందర్శించారు. ప్రత్యేక గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామీజీని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. గోశాల ప్రధాన కార్యదర్శి వినోద్ పట్వారీ, మారుతి మందిర్ అర్చకులు ప్రవీణ్ మహరాజ్, గోశాల ప్రతినిధులు గంగాధర్, చరణ్, భక్తులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మాదరి అన్నపూర్ణ ట్రస్టు చైర్మన్ ఎం. రాజన్న శనివారం పరీక్ష ప్యాడ్లను అందజేశారు. హెచ్ఎం శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు..

బాల్కొండ: మెండోరా మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులు వేర్వేరు ప్రాంతాల్లో తమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకున్నారు. వాటిని సీఈఐఆర్ ద్వారా జాడ తెలుసుకొని పోలీసులు శనివారం వారికి ఎస్సై నారాయణ చేతుల మీదుగా అందజేశారు.

బోదకాలు వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

వేల్పూర్: మండల కేంద్రంలో బోదకాలు వ్యాధిపై స్థానిక పీహెచ్‌సి సిబ్బంది శనివారం గాంధీ విగ్రహం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి ఏవిధంగా వ్యాపిస్తుంది, వ్యాధి లక్షణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. ఆరోగ్యకార్యకర్తలు సమంత, రాధిక, ఆశావర్కర్లు శారద, వీణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు



బోధన్‌లో దీక్షలు చేస్తున్న నాయకులు

రెంజల్/రుద్రూర్/బోధన్‌టౌన్/బోధన్: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చేంత వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలు బోధన్ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్నాయి. రెంజల్, రుద్రూర్, బోధన్, సాలూర మండలాల్లో శనివారం చేపట్టిన దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు.

విద్యుత్ సరఫరాకు కర్రలే ఊతం

- సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు విన్నవించిన రైతులు
- పట్టించుకోని అధికారులు





ముల్లంగి(బి) మార్గంలో డక్‌ఫారం వద్ద కర్ర పై ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు

మాక్లూర్ : మండల కేంద్రంలోని డక్‌ఫారం వద్ద ముల్లంగి(బి) రోడ్డుపై విద్యుత్ సరఫరాకు కర్రలే ఆధారంగా మారాయి. కర్ర తడిచి ఎవరైనా ముట్టుకుంటే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. లేదా గాలి వీచి కర్ర విరిగినా విద్యుత్ వైర్లు రోడ్డుపై పడే అవకాశం ఉంది. రాత్రివేళలో గమనించక ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే అవకాశం కూడా ఉంది. ప్రమాదం జరిగితే కాని స్పందించరా అంటూ అధికారులపై స్థానిక రైతులు మండిపడుతున్నారు. పలుమార్లు ఈ విషయం గురించి విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని వారంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి కర్రల స్థానంలో సిమెంట్ స్తంభాలను పాతి విద్యుత్ లైన్‌ను సరి చేయాలని కోరుతున్నారు.

రెండు స్తంభాలు లేవా?

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రెండు స్తంభాలు లేవంటే చెప్పుకోవటానికే సిగ్గుగా ఉంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకోవాలి. వెంటనే కర్రల స్థానంలో సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేయాలి. – దుద్దు గంగాధర్, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి

ప్రతిపాదనలు పంపించాం

డక్‌ఫారం వద్ద ముల్లంగి (బి) రోడ్డుపై కర్రలు ఉపయోగించి విద్యుత్ వైర్లను రోడ్డు దాటించాం. ఆ సమయంలో స్తంభాలు లేక అలా చేయాల్సి వచ్చింది. ఈ విషయమై సామగ్రి కోసం ప్రతిపాదనలు పంపించాం. రాగానే అదే పని పూర్తి చేస్తాం. – మిథున్, విద్యుత్ ఏఈ, మాక్లూర్

మధుర ఘట్టం.. స్వామివారి రథోత్సవం

- నేడు మోర్తాడ్ వెంకన్న రథయాత్ర
- భక్తుల కొంగుబంగారం వేంకటేశ్వర స్వామి



రథోత్సవానికి సిద్ధమైన స్వామివారి రథం

మోర్తాడ్ : మండల కేంద్రంలో కొలువైన వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో మధురమైన ఘట్టం రథోత్సవం. తెలంగాణలోనే అతి పెద్ద రథం, అత్యంత పురాతనమైన రథం మోర్తాడ్ వేంకటేశ్వర స్వామిది కావడం విశేషం. 50 ఫీట్ల ఎత్తయిన రథాన్ని 1932లో తయారు చేయించారు. ప్రాచీన ఆలయాల్లో ఒక్కటైన మోర్తాడ్ వేంకటేశ్వర స్వామి గురించి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. తిరుపతి వెళ్లి స్వామివారిని దర్శించుకోలేని ఒక భక్తుడు ఆ దేవ దేవుడ్ని ప్రార్థించగా పాము రూపంలో సాక్షాత్కరించిన స్వామివారు మోర్తాడ్‌లో కొలువైనట్లు ఒక కథ ప్రచారంలో ఉంది. మోర్తాడ్‌లో వెలసింది సాక్షాత్తు తిరుపతి వేంకటేశ్వర స్వామి అని చెప్పడానికి మరో కథ ప్రచారంలో ఉంది. మోర్తాడ్ వేంకటేశ్వర స్వామి ఆలయ వెనుక భాగంలో శిలాశాసనం రాసి ఉంది. ఇది ఆలయ చరిత్రను వర్ణించడానికి రాశారని పూర్వీకులు చెబుతున్నారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మోర్తాడ్‌లోని శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి రథోత్సవం, జాతరను ఆదివారం అర్ధరాత్రి నిర్వహించడానికి వీడీసీ అన్ని ఏర్పాట్లు చేసింది.

వృత్తి నైపుణ్యంపై ప్రత్యేక శిక్షణ



మాట్లాడుతున్న న్యాక్ సభ్యుడు కృష్ణారెడ్డి

ఆర్మూర్‌టౌన్: వృత్తి నైపుణ్యం రంగంలో అనుభవం కలిగిన వారికి న్యాక్ సంస్థ ద్వారా పొందిన స్కిల్ అప్‌గ్రేడేషన్ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాక్ సంస్థ సభ్యుడు కృష్ణారెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సి కన్వెన్షన్ హాల్‌లో న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ అప్‌గ్రేడేషన్ సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వృత్తి నైపుణ్యం గురించి వివరించి, ట్రైనింగ్ పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు



సాలంపాడ్‌లో కుస్తీ పడుతున్న మల్లయోధులు



విజేతలకు నగదు అందిస్తున్న గ్రామపెద్దలు

బోధన్: హోలీ పండుగను పురస్కరించుకుని శనివారం సాయంత్రం సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీలకు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల మల్లయోధులు తరలివచ్చి తలపడ్డారు. ఆద్యంతం కుస్తీ పోటీలు ఉత్కంఠగా సాగాయి. విజేతలకు నగదు బహుమతిని సాలూర సొసైటీ సీఈవో బస్వంత్‌రావు పటేల్, కాంగ్రెస్ నేత సంతోష్ రెడ్డి అందించారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



తనిఖీ చేస్తున్న ఎస్సై ఇంద్రకరణ్‌రెడ్డి

ఆర్మూర్ టౌన్: మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడపొద్దని ఎస్సై ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద శనివారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించాలని, వాహన ధ్రువీకరణ పత్రాలు వెంటే ఉంచుకోవాలన్నారు.

ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభం

జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో శనివారం ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ద్వారా విద్యా బోధనను ఎంఈవో చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో లు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలనే సంకల్పంతో ఏఐ ఆధారిత బోధన తరగతులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మెరుగైన విద్య అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. – సాక్షి నెట్‌వర్క్



ఉప్లూర్‌లో ఏఐ బోధన తరగతులు ప్రారంభిస్తున్న ఎంఈవో ఆంధ్రయ్య



కిసాన్‌నగర్‌లో.. ఎంఈవో రాజేశ్వర్



పడగల్ ప్రైమరీస్కూలులో..



మంథని పాఠశాలలో.. ఎంఈవో రాజ గంగారాం

అనుమతి లేని నిర్మాణాలను తొలగించాలి



ఫిర్యాదు అందజేస్తున్న తగిలేపల్లి గ్రామస్తులు

వర్ని: తగిలేపల్లిలో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా పెరిక సంఘం భవనం ప్రహరీకి గేటు నిర్మించడం వల్ల ప్రజలు ఆలయానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ శనివారం తగిలేపల్లి గ్రామస్తులు జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. గజ్జలమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాలంటే ఇబ్బంది ఏర్పడిందని, వెంటనే గేటుతో పాటు ఆలయానికి ఇబ్బందిగా ఉన్న ప్రహరీని తొలగించే చర్యలు తీసుకోవాలని కోరారు.

'జగదీష్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి'



మాట్లాడుతున్న వేణుగోపాల్ యాదవ్

కమ్మర్‌పల్లి : శాసనసభ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను 'సభ నీ సొంతం కాదు' అంటూ ఏకవచనంతో మాట్లాడి సభాపతి స్థానాన్ని అగౌరవపరిచిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన కమ్మర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడం బీఆర్‌ఎస్‌కు ఇష్టం లేనట్టుందని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్కని కూడా ఇలానే అవమానపరిచారని గుర్తు చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు పడిగెల ప్రవీణ్‌రెడ్డి, నర్సయ్య, రాజేంద్రప్రసాద్, మల్లయ్య, గంగాధర్, అజారొద్దీన్ పాల్గొన్నారు.

గోడ నిర్మించారు.. క్యూరింగ్ మరిచారు



బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్ కూడలి వద్ద గల తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల ప్రహరీపై గోడ నిర్మించి ఎత్తును పెంచారు. కాని గోడకు నీరు పట్టి క్యూరింగ్ చేయడం మరిచారు. సుమారుగా రూ. 10 లక్షలతో పనులు చేపడుతున్నారు. అసలే ఎండలు మండుతున్నాయి. ఈ సమయంలో క్యూరింగ్ చేయకపోతే నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి వెంటనే క్యూరింగ్ చేయించాలని కోరుతున్నారు.

స.హ. చట్టం రామబాణం లాంటిది



చట్టం గురించి వివరిస్తున్న న్యాయవాది ఆనంద్

ఆర్మూర్‌టౌన్: సమాచార హక్కు చట్టం(స.హ.చట్టం) రామబాణం లాంటిదని న్యాయవాది గటడి ఆనంద్ అన్నారు. పట్టణంలోని రాంమందిర్ పాఠశాలలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స.హ.చట్టం దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమకు కావలసిన సమాచారం తెలుసుకోవడానికి దోహదపడుతుందన్నారు. అవినీతి అంతమొందాలంటే ఈ చట్టంతోనే సాధ్యమన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. దరఖాస్తుదారుడు కోరిన సమాచారం 30 రోజుల్లో సంబంధిత అధికారి ఇవ్వాలని, ఇవ్వని పక్షంలో పై అధికారికి అప్పీలుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.1000 ప్రోత్సాహక బహుమతి ఇస్తామన్నారు. హెచ్‌ఎం జి గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుజనులు ఏకం కావాలి

బోధన్: రాజ్యాధికారం కోసం బహుజనులు ఏకం కావాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణంలోనిఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం జయంతి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఓటు హక్కును రాజ్యాధికారం సాధించేందుకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆయన సారథ్యంలో ఉత్తర ప్రదేశ్‌లో పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రతినిధి న్యాయవాది నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు సింగాడే పాండు, నాయకులు గైని గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమం ప్రారంభం

వర్ని: విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా సులభమైన పద్ధతిలో విద్యను బోధించడానికి, విద్య పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్‌ఎల్‌ఎన్) కార్యక్రమాన్ని శనివారం వర్ని మండలంలో ఎంఈవో సాయిలు ప్రారంభించారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా ఆరు జిల్లాలను ఎంపిక చేయగా దీనిలో నిజామాబాద్ జిల్లా ఒకటి. జిల్లాలోని వర్ని మండలంలో పాత వర్ని, సత్యనారాయణపురం, జలాల్పూర్ పాఠశాలలను అధికారులు ఎంపిక చేసి శనివారం ప్రారంభించారు. డిజిటల్ పద్ధతిలో విద్యార్థులకు బోధన అందించనున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	యుగానికి ఒక్కడు (తెలుగు)-10.50, 7.05 ల్యాంప్(తెలుగు)-1.55 1000 వాలా(తెలుగు)-4.20 ఛావా(హిందీ)-10.10
స్క్రీన్-2	ఛావా(తెలుగు)-11.30, 2.50, 6.10, 9.30
స్క్రీన్-3-	దిల్‌రూబా (తెలుగు) - 10.15, 1.25, 7.30, 10.40 ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-4.35
స్క్రీన్-4	కోర్ట్(తెలుగు)-10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దిల్‌రూబా(తెలుగు) - 11.00, 4.35, 7.30, 10.25 ఛావా(హిందీ)-1.40
స్క్రీన్-2	యుగానికి ఒక్కడు -11.00, 4.40 కోర్ట్(తెలుగు)-1.45, 7.35, 10.30
స్క్రీన్-3	ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.30, 7.30 ఛావా(తెలుగు)-4.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00, 4.15 ఆఫీసర్ ఆన్ డ్యూటీ(తెలుగు)-1.20 కోర్ట్(తెలుగు)-7.35, 10.40
స్క్రీన్-2	కోర్ట్(తెలుగు)-10.00, 4.25 ఛావా(తెలుగు)-1.05, 7.30 ఛావా(హిందీ)-10.50
స్క్రీన్-3	ఛావా(హిందీ)-10.30, 1.50 ల్యాంప్(తెలుగు)-5.10 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.35 యుగానికి ఒక్కడు(తెలుగు)-10.45
స్క్రీన్ -4	దిల్‌రూబా(తెలుగు)-10.15, 4.10, 7.20, 10.30 1000 వాలా(తెలుగు)-1.25
లలితామహల్	కోర్ట్ (తెలుగు)-11.00, 2.00, 6.00 10.00
దేవి	దిల్‌రూబా(తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
నటరాజ్	యుగానికి ఒక్కడు (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
విజయ్	ఛావా (తెలుగు)-10.30, 2.15, 6.10, 10.05

మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	82,047		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

రుద్రూర్: కోటగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్- 2025ను నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, పరుగు పందెం పోటీలను నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడారు. కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి గంగారాం, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు బాజన్న గైని కార్యవర్గం ఎన్నిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హుస్నాబాద్ కాలనీ మున్నూరుకాపు బాజన్న గైని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుప్పాల గిరి, కమిటీ సభ్యులుగా బోడమిది సురేష్, పాల భాస్కర్, లక్కాకుల శేఖర్, ఆకుల గంగారాంలు ఎన్నికయ్యారు. అలాగే సర్వసమాజ్ సభ్యునిగా కలిగోట భూమేశ్వర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మాజీ అధ్యక్షుడు దోమకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు

ఔటిగల్లి మాల సంఘం అధ్యక్షుడిగా యుగంధర్

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణానికి చెందిన బీజేపీ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్‌ను అరుంధతి నగర్, ఔటిగల్లి మాల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్.. పులి యుగేంధర్‌ను శాలువాతో సత్కరించారు. బీజేపీ ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షుడు దోండి ప్రకాష్, కార్యదర్శి మిర్యాల్కర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

బాల్కొండ: మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాన్షీరాం 91వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు మురళి, రంజిత్, సాయి, క్రాంతి, కిరణ్, ప్రవీణ్, అనిల్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

వేల్పూర్: రామన్నపేట్‌లో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి శనివారం ప్రారంభించారు. మండల పీఆర్ ఏఈ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దామోదర్‌గౌడ్, రమణ, మల్లేష్, మల్లయ్య, శోభన్‌రెడ్డి,భూమేశ్వర్, లింబారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

రుద్రూర్: చిక్కడపల్లి, అంబం(ఆర్) గ్రామాల్లో శనివారం ఎన్‌ఆర్‌ఐ కోనేరు శశాంక్, బీజేపీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి బియ్యం, నగదు అందచేశారు. అంబం(ఆర్)లో రెండు గృహాలు శుక్రవారం దగ్ధమైనట్టు తెలుసుకుని బాధితులను పరామర్శించారు. ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం, రూ. 5 వేల నగదు అందచేశారు. చిక్కడపల్లిలో బీజేపీ కార్యకర్త కుటుంబ సభ్యులకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి, ఈ కుటుంబాన్ని పరామర్శించి రూ.25 కిలోల బియ్యం, రూ. 5 వేల చొప్పున నగదు అందచేశారు. నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ఆలపాటి హరికృష్ణ పాల్గొన్నారు.